సాక్షి
ఏలూరు
బుధవారం । 10 । మే । 2023



ఆంజనేయస్వామికి పూజలు

జంగారెడ్డిగూడెం రూరల్: మద్ది ఆంజనేయ స్వామి క్షేత్రం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారికి తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు.



కోట సత్తెమ్మ జాతర

యలమంచిలి: ఇలపకుర్రు పంచాయతీ కుమ్మరపాలెంలో కోట సత్తెమ్మ జాతర ఘనంగా నిర్వహించారు. పూలతో అలంకరించిన వాహనంపై ఊరేగించారు.



క్షీరారామంలో గణపతి హోమం

పాలకొల్లు సెంట్రల్: క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా గణపతి హోమం జరిపించారు. హోమంలో 15 మంది దంపతులు పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

పోలవరం ముంపు భూములపై విచారణ



ముంపు భూములు పరిశీలిస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణరెడ్డి

వేలేరుపాడు: పోలవరం ముంపు మండలమైన వేలేరుపాడు మండలంలో నష్టపరిహారానికి నోచుకోని భూములను పోలవరం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎస్‌డీసీ) సూర్యనారాయణ రెడ్డి మంగళవారం విచారించారు. మండలంలోని నార్లవరం, చాగరపల్లి, పూచిరాల, సుద్ద గుంపు, చిగురుమామిడి నిర్వాసిత రైతులు ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించారు. దీంతో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విచారించారు. నిజంగా ఈ భూములన్నీ 41.15 కాంటూర్ లెవల్‌లో ఎఫ్‌ఆర్‌ఎల్ స్టోన్స్‌కు (ఫుల్ రిజర్వాయర్ లెవల్) లోపల ఉన్నాయా..? లేక ఎఫ్‌ఆర్‌ఎల్ స్టోన్స్‌కు బయట ఉన్నాయా..? అన్న అంశాలను పరిగణనలోకి తీసుకొని విచారించారు. ఇందులో కొన్ని భూములు ఎఫ్‌ఆర్‌ఎల్ బయట ఉన్నట్లు, మరికొన్ని ఎఫ్‌ఆర్‌ఎల్ లోపల ఉన్నట్లు గుర్తించారు. తొమ్మిది మంది నిర్వాసిత రైతుల్లో ఎఫ్‌ఆర్‌ఎల్ లోపల ముగ్గురు నిర్వాసిత రైతుల భూములు మాత్రమే ఉన్నాయి.

ఉమెన్ డ్రాప్ ఎట్ హోం వాహనం ప్రారంభం



పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ మేరీ ప్రశాంతి

ఏలూరు టౌన్: ఏలూరు నగరంలో 'ఉమెన్ డ్రాప్ ఎట్ హోం' ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి నాంది పలికారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఉమెన్ డ్రాప్ ఎట్ హోం వాహనానికి జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనంలో మహిళలను సురక్షితంగా వారి ఇంటివద్దకు చేర్చేందుకు ప్రత్యేకంగా వాహనంలో ఒక మహిళా కానిస్టేబుల్‌ను ఉంచుతున్నారు. రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము 5 గంటల మధ్య ఉమెన్ డ్రాప్ ఎట్ హోమ్ సేవలు అందుబాటులో ఉంటాయని ఎస్పీ మేరీ ప్రశాంతి తెలిపారు. ఎవరైనా దూరప్రాంతాల నుంచి వస్తూ ఏలూరు నగరంలో రాత్రి వేళ గమ్యస్థానానికి చేరేందుకు ఎలాంటి రవాణా సౌకర్యం లేకుంటే పోలీస్ కంట్రోల్ రూమ్ 100 లేదా 112 లేదా ఫోన్‌నెంబర్ 83329 59175కు కాల్ చేయాలని సూచించారు.

13 నుంచి హనుమజ్జయంతి ఉత్సవాలు



మద్ది క్షేత్రంలో మాట్లాడుతున్న ఆలయ ఈఓ

జంగారెడ్డిగూడెం రూరల్: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో ఈ నెల 13 నుంచి 17 వరకు హనుమజ్జయంతి ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ఈవో ఆకుల కొండలరావు తెలిపారు. ఈ నెల 13న మద్ది ఆంజనేయ స్వామి నిజరూప దర్శనం, 14న హనుమజ్జయంతి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, లక్ష తమలపాకులతో పూజ, పంచామృతాలతో అభిషేకాలు, 15న సువర్చలా హనుమద్ కల్యాణం, సాయంత్రం 6 గంటలకు స్వామి గ్రామోత్సవం, 16న ఉపాలయంలో ఉన్న అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణం, 17న ప్రత్యేక హోమాలు, పుష్కరిణిలో స్వామి వారికి చక్రస్నానం, రాత్రి 7 గంటలకు స్వామి తెప్పోత్సవం జరుగుతాయని తెలిపారు.

ఏఆర్‌టీ సెంటర్లకు అనుమతిపై సమీక్ష

ఏలూరు(మెట్రో): సహాయక పునరుత్పత్తి సాంకేతికత చట్టం -2021 (అసిస్టెడ్ రీప్రొడక్టివ్ టెక్నాలజీ యాక్ట్-2021) జిల్లాలో అమలు, పర్యవేక్షణపై జిల్లా రెవిన్యూ అధికారి ఏవీఎస్‌ఎస్ మూర్తి అధ్యక్షతన మంగళవారం జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. డీఎంఅండ్‌హెచ్‌ఓ డి.ఆశ మాట్లాడుతూ జిల్లాలో ఇంతవరకు రెండు ఆసుపత్రులు ఏఆర్‌టి అనుమతుల కోసం దరఖాస్తు చేశాయని అన్నారు. దరఖాస్తులు, తనిఖీ రిపోర్ట్స్ పరిశీలించి జిల్లాలో రెండు ఏఆర్‌టీ సెంటర్లకు అనుమతులు మంజూరు చేసేందుకు తదుపరి చర్యలు తీసుకోవాలని, డీఎంఅండ్‌హెచ్‌ఓను డీఆర్వో ఆదేశించారు.

నిఘా నేత్రం.. మీ ఇళ్లు భద్రం

- ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లో నమోదు చేసుకుంటే చాలు..
- చోరీలకు చెక్‌పెడుతూ సాంకేతిక కాపలా
- పైసా ఖర్చు లేకుండా పోలీసుల ఉచిత సేవలు

ఏలూరు టౌన్: వేసవి సెలవుల్లో కుటుంబంతో సరదాగా టూర్లకు ప్లాన్ చేస్తున్నారా .. రోజుల తరబడి ఇంట్లో ఎవరూ లేకపోతే దొంగల భయం మనల్ని వెంటాడుతుంది. అయితే ఇప్పుడు ఆ భయం అవసరం లేదంటున్నారు జిల్లా పోలీసులు.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోలీసులు మీ ఇంటికి ప్రత్యేక కాపలా ఏర్పాటు చేస్తారు. మళ్ళీ మీరు తిరిగి వచ్చే వరకూ మీ ఇంటి తలుపు ముట్టుకుంటే చాలు పోలీస్ నిఘా కేంద్రంలో బెల్ మోగుతుంది. తక్షణం రంగంలోకి దిగి దొంగల భరతం పట్టేందుకు పోలీసులు సిద్ధంగా ఉంటారు. సెలవుల్లో ఇళ్లు భద్రంగా ఉంచేందుకు ఏకైక మార్గం.. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం(ఎల్‌హెచ్‌ఎంఎస్). ఈ యాప్‌లో నమోదు చేసుకుని, ఊరు వెళ్ళే సమయంలో మీ ఇంటిని పోలీస్ నిఘా పరిధిలో ఉంచండి.

నిర్లక్ష్యంతో భారీ మూల్యం

రోజుల తరబడి ఇంటికి తాళాలు వేసి ఉండడం దొంగలకు అదనుగా మారుతుంది. తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడే గ్యాంగ్‌లు ఎక్కువయ్యాయి. వేసవి వస్తే చాలు దొంగల బెడద మరింత పెరిగిపోతూ జనాల్ని నిద్రపోనివ్వడం లేదు. చోరీలకు చెక్ పెట్టాలంటే లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)ను ఆశ్రయించాలి. ఈ యాప్‌ను వినియోగిస్తే మీ ఇళ్లకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పోలీస్ గస్తీ ఉంటుంది.

జిల్లాలో ఎల్‌హెచ్‌ఎంఎస్



ఏలూరు జిల్లాలో చోరీ సంఘటనలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఏలూరు జిల్లాలో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ అందుబాటులో ఉంది. ఐదేళ్ళ క్రితం ఏలూరు నగరంలో ఎల్‌హెచ్‌ఎంఎస్‌లో రిజిస్టర్ చేసుకున్న ఒక కుటుంబం ఊరు వెళ్ళగా దొంగలు ఇంట్లోకి చొరబడే ప్రయత్నం చేశారు. వెంటనే నిఘా కెమెరాలు పోలీసులను అప్రమత్తం చేయగా వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు దొంగలను పట్టుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంతవరకూ 36,259 మంది యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నారు. వీరిలో 891మంది పోలీసులకు రిక్వెస్ట్ పెట్టుకోగా పోలీసులు సేవలు అందించారు.

అంతా ఉచితమే


మీరు రూపాయి చెల్లించాల్సిన పనిలేదు. పైసా ఖర్చు లేకుండా ఇంటికి పోలీసులు నిఘా నేత్రాలను అమర్చి కాపలా పెడతారు. విద్యుత్ లేకున్నా కెమెరా, సెన్సార్ పరికరాలు పనిచేస్తాయి. పోలీస్ కంట్రోల్‌రూమ్‌తో అనుసంధానం చేస్తారు. గుర్తు తెలియని వ్యక్తులు, దొంగలు ఇంట్లోకి ప్రవేశించాలని ప్రయత్నిస్తే సెన్సార్ అలెర్ట్ చేయగా సీసీ కెమెరాలు ఫొటోలు తీయటంతోపాటు, మీ సెల్‌ఫోన్లలో ఇంటి వద్ద పరిస్థితులను ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం ఉంటుంది. దొంగలు ఇంట్లోకి చొరబడేందుకు ప్రయత్నిస్తే వెంటనే సెన్సార్ ద్వారా పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు సమాచారం వెళుతుంది.

యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి

గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్ళి ఎల్‌హెచ్‌ఎంఎస్ ఏపీ పోలీస్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ యాప్‌లో ఫోన్ నెంబర్, ఇంటి చిరునామాను పొందుపరిచి రిజిస్టర్ చేసుకోవాలి. రిజిస్టర్ చేసుకున్న వ్యక్తికి ఒక ఐడీ కేటాయిస్తారు. మీరు ఊరు వెళ్ళాలి అనుకుంటే ఈ యాప్‌లోకి వెళ్ళి యూజర్ ఐడీని నమోదు చేసుకోవాలి. ఊరు వెళ్ళే రోజు, తిరిగి వచ్చే రోజును ఎంటర్ చేయాల్సి ఉంటుంది. రిక్వెస్ట్ పోలీస్ వాచ్ అనే ఆప్షన్‌ను ఎంపిక చేసుకుంటే చాలు... వెంటనే సమాచారం పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు వెళ్ళటం ద్వారా మీ ఇంటి సమీపంలోని పోలీస్ సిబ్బంది మీకు పరికరాలను అమర్చి నిఘా నేత్రం పర్యవేక్షణలో ఉంచుతారు.

ఏలూరు జిల్లాలో	
ఎల్‌హెచ్‌ఎంఎస్ రిజిస్ట్రేషన్	- 36,259
ఊరు వెళుతూ వాచ్ రిక్వెస్ట్ పెట్టినవి	- 891
ఏలూరు నగరంలో రిజిస్ట్రేషన్లు	- 9వేలు

ప్రజల్లో అవగాహన రావాలి



ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి. చాలా కాలంగా ఈ సేవలను అందుబాటులో ఉంచినా చాలామందికి అవగాహన లేకపోవటంతో దొంగలకు అవకాశం ఇస్తున్నారు. నిఘా నేత్రాలు మీ ఇంటికి కాపలాగా ఉంటాయి. మీరు మీ సెల్‌ఫోన్లలోనూ చూసుకునే అవకాశం ఉంది.

– సీహెచ్ మురళీకృష్ణ, ఏలూరు సీసీఎస్ సీఐ

చోరీలకు చెక్



వేసవి సెలవులకు సరదాగా విహార యాత్రలు, బంధువుల ఇళ్ళకు, ఇతర పనులపై ఊరు విడిచి బయట ప్రాంతాలకు వెళితే.. ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ సేవలను వినియోగించుకోవాలి. తాళాలు వేసిన మీ ఇంటిలోకి దొంగలు జొరబడి విలువైన బంగారు వస్తువులు, నగదును చోరీ చేయకుండా నిరోధించేందుకు అవకాశం ఉంది. మీ ఇంట్లో బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి.

– డీ మేరీ ప్రశాంతి, ఏలూరు జిల్లా ఎస్పీ

నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారం



సీఎం ప్రసంగాన్ని వీక్షిస్తున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు

ఏలూరు(మెట్రో): సంతృప్తి స్థాయిలో వినతుల పరిష్కారమే లక్ష్యంగా ప్రజలకు నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే ఉద్దేశంతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్, కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఎస్పీ డి.మేరి ప్రశాంతి, ఎమ్మెల్యేలు దూలం నాగేశ్వరరావు, వీఆర్ ఎలీజా, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ అపూర్వ భరత్, డీఆర్‌ఓ ఏవీఎస్‌ఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. శాసన సభ్యులు వీఆర్ ఎలీజా, దూలం నాగేశ్వరరావులు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గురించి ప్రజలు తెలుసుకొనేందుకు వీలు కల్పించడంతోపాటు వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమే ఈ వేదిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్న తపనతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంచి కార్యక్రమానికి నాంది పలికారన్నారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబరు 1902కు తమ సమస్యల పరిష్కారానికి సంప్రదించవచ్చన్నారు.

మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం

జిల్లా ఎస్పీ డీ మేరీ ప్రశాంతి

ఏలూరు టౌన్: మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం మోపాలని.. మత్తుకు యువత, విద్యార్థులు బానిసలు కాకుండా నిరోధించేందుకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ డీ.మేరీ ప్రశాంతి అన్నారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మాదకద్రవ్యాలపై యుద్ధం చేయాలన్నారు. కేవలం గంజాయి రవాణా, సరఫరా మీద మాత్రమే కాకుండా మత్తును కలిగించే ఉత్ప్రేరకాలు సమాజానికి ప్రమాదకరంగా మారాయని చెప్పారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోను ఏర్పాటు చేసి వీటిని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారని తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసలైన వ్యక్తులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం ద్వారా వారిలో మార్పు తీసుకురావాలని సూచించారు. ప్రత్యేకంగా గ్రామాల్లో సేవలు అందిస్తోన్న వైద్యులు మత్తుపదార్థాలు సేవించిన వ్యక్తులను గుర్తించి వారి సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. జిల్లాలో గంజాయి విక్రయాలు పూర్తిగా కట్టడి చేయాలని, ఎక్కడా ఉండకూడదని జిల్లా ఎస్పీ ఆదేశించారు. మాదకద్రవ్యాలతో దుష్పరిణామాలను వివరిస్తూ స్కూల్స్, కాలేజీలు, ఇంజనీరింగ్ కళాశాలల్లోనూ విద్యార్థులకు అవగాహన కల్పించాలని చెప్పారు. విద్యాసంస్థలు, మాల్స్, గోడలపై టోల్‌ఫ్రీ నెంబర్ 14500 ప్రదర్శించాలని, ప్రజలను చైతన్యవంతులను చేయటం ద్వారా మార్పు తీసుకురావాలని ఎస్పీ కోరారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్నా విక్రయించినా, సేవించినా టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ, ప్రజలు మత్తు పదార్థాల నివారణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, కమిటీ సభ్యులు తమ సలహాలు, సూచనలు, అభిప్రాయాలను తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఏవీఎస్ మూర్తి, ఎస్‌ఈబీ సూపరింటిండెంట్ అరుణకుమారి, అటవీశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, డ్రగ్ ఇన్స్‌పెక్టర్, పోలీస్ అధికారులు ఉన్నారు.



గడువులోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి



కొమడవోలు జగనన్న లేఅవుట్ పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్, కలెక్టర్

ఏలూరు(మెట్రో): గృహ నిర్మాణాలకు ప్రస్తుత వాతావరణం అనువుగా ఉన్న నేపథ్యంలో హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, ఏలూరు జిల్లా ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏలూరు అర్బన్ పరిధిలో కొమడవోలులో జగనన్న కాలనీ లేఅవుట్‌ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా కాలనీలో జరుగుతున్న గృహనిర్మాణాల పురోగతిని తాగునీరు, విద్యుత్, రహదారులు వంటి సౌకర్యాల ఏర్పాటును పరిశీలించారు. ప్రాజెక్ట్ విలువ, ఇప్పటి వరకు ఎంత శాతం పనులు పూర్తయ్యాయని హౌసింగ్ పీడీని వివరణ కోరారు. ప్రతి గృహాన్ని నిర్ణీత గడువులోపు పూర్తిచేయడానికి ఎక్కువ కూలీలను పెట్టి కాలనీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కాలనీ కాంట్రాక్టర్‌ను ప్రత్యేకాధికారి ఆదేశించారు. ఇళ్ల పట్టా పొందిన ప్రతిఒక్కరూ నిర్మాణం చేపట్టి పూర్తిచేయడంతోపాటు మౌలిక సదుపాయాల కల్పనపై ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేయాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు భూమిని గుర్తించామని, త్వరలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. తాగునీటి నిమిత్తం మున్సిపాలిటీ నుండి అమృత్-2 పథకం కింద ఏర్పాట్లకు ప్రణాళికను ప్రతిపాదించినట్లు కలెక్టర్ ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్‌కు వివరించారు. పరిశీలనలో హౌసింగ్ పీడీ ఇ.నరసింహారావు, ఆర్‌డీఓ కె.పెంచలకిషోర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనరు ఎస్.వెంకటకృష్ణ, ఏలూరు తహశీల్దారు సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్‌లోని ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి ఉత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను దెందులూరు శాసనసభ్యుడు కొఠారు అబ్బయ్య చౌదరి ప్రారంభించారు. ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేసిన వేదికను పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. అంతకుముందు దేవస్థానంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి ఆలయ పాలకమండలి చైర్మన్ నెరుసు భూషణం, ప్రధాన అర్చకుడు మారేపల్లి సీతారామానుజాచార్యులు, అర్చకులు గొట్టిపాళ్ల శ్రీనివాసాచార్యులు, శృంగారం వెంకట శేషారామాచార్యులు స్వాగతం పలికారు. హనుమంతుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమలపాకులతో అంజనీపుత్రునికి అర్చన చేశారు. దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పన కనకదుర్గాప్రసాద్, పెదపాడు వైస్ ఎంపీపీ పద్మావతి దంపతులు అభయాంజనేయునికి 1008 గులాబీ పూలతో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వాయుపుత్రునికి బంగారు, వెండి పుష్పాలతో ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. స్థానిక ఏలూరురోడ్డులో జై హనుమాన్ భజన మండలి మహిళలు నిర్వహించిన కోలాటం ఆద్యంతం ఆకట్టుకుంది.



హనుమజ్జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

14 వరకు అక్రెడిటేషన్ గడువు పెంపు

ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లాలోని పాత్రికేయులకు 2023, 2024 సంవత్సరాలకు మొదటి విడతలో అక్రెడిటేషన్ కార్డులు మంజూరుకు దరఖాస్తు గడువును ఈనెల 14 వరకు పొడిగించినట్లు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మంగళవారం తెలిపారు. తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని, తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, అవసరమైన డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలని, సదరు దరఖాస్తును, అప్‌లోడ్ చేసిన డాక్యుమెంట్ల జిరాక్స్ ప్రతులను మే 14 లోగా అందించాలన్నారు. వెబ్‌సైట్‌లో తమ పత్రిక, చానల్‌కు సంబంధించిన వివరాలు లేని వారు, వాటిని వెబ్‌సైట్‌లో పొందుపరిచేందుకు నిబంధనల మేరకు పత్రికలకు సంబంధించి ఆర్‌ఎన్‌ఐ సర్టిఫికెట్ నకలు, గత మూడు నెలల దినపత్రికల ప్రతులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

నేడు పాలిసెట్

- ఏలూరు జిల్లాలో 8, పశ్చిమలో 19 కేంద్రాలు
- పరీక్ష రాయనున్న 10,170 మంది విద్యార్థులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నేడు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని 27 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ఏలూరు జిల్లాలోని ఏలూరులో 8 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేశారు. పశ్చిమ గోదావరి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో మొత్తం 19 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రవేశ పరీక్ష రాయడానికి ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి మొత్తం 10,170 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారు. వారిలో ఏలూరు జిల్లా నుంచి 3,708 మంది, పశ్చిమ గోదావరి నుంచి 6,462 మంది ఉన్నారు.

9 గంటలకే కేంద్రాలకు చేరుకోవాలి

పరీక్ష ఉదయం 11 గంటలకు ప్రారంభమై ఒంటి గంట వరకూ జరుగుతుంది. విద్యార్థులు ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. విద్యార్థులను ఉదయం 9.30 గంటలకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారు. విద్యార్థులు తమతో పాటు పరీక్షా కేంద్రంలోకి హాల్ టిక్కెట్, బ్లాక్/బ్లూ బాల్‌పాయింట్ పెన్, హెచ్‌బీ పెన్సిల్, ఎరైజర్ మాత్రమే తీసుకెళ్లాలి. కాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. పాలిసెట్‌లో ర్యాంకులు సాధించి వివిధ పాలిటెక్నిక్ కళాశాలల్లో సీట్లు పొందిన విద్యార్థుల్లో అర్హులైన వారికి ఫీజు చెల్లించాల్సిన అవసరమే ఉండదు. ఆ విద్యార్థులకు మూడు సంవత్సరాల పాటు జగనన్న విద్యా దీవెన పథకం కింద ఫీజు రీఎంబర్స్‌మెంట్ లభిస్తుంది. దీనితో పాటు జగనన్న వసతి దీవెనకు సైతం అర్హులవుతారు. పాలిటెక్నిక్ డిప్లమో పూర్తి చేసిన విద్యార్థులు ఈ-సెట్ ప్రవేశ పరీక్షా రాయడం ద్వారా బీటెక్ కోర్సుల్లో నేరుగా ద్వితీయ సంవత్సరం చదవడానికి అర్హత సాధిస్తారు.

సిబ్బందికి పూర్తయిన శిక్షణ

పరీక్షల నిర్వహణకు సంబంధించి నియమితులైన అధికారులు, సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తి చేశారు. ప్రతీ పరీక్షా కేంద్రానికి ఒక పరిశీలకుడు, ప్రతి 24 మంది విద్యార్థులకు ఒక ఇన్విజిలేటర్ చొప్పున నియమించారు. రెవెన్యూ, పోలీస్, విద్యా శాఖలకు చెందిన ఉద్యోగులతో ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో గాలీ వెలుతురు సౌకర్యంతో పాటు విద్యార్థులకు తాగు నీటి సౌకర్యాన్ని అందుబాటులో ఉంచారు.

నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదు



పరీక్ష ప్రారంభమయ్యే సమయం ఉదయం 11 గంటలు దాటి ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు. ఏలూరు నగరంలో పాలిసెట్ రాయడానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల కోసం ఏలూరు కొత్త బస్టాండులో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశాం. పరీక్షా కేంద్రాల గురించి తెలుసుకోవడానికి ఈ హెల్ప్‌లైన్ కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

– అక్కినేని శివకుమార్, అసిస్టెంట్ కో–ఆర్డినేటర్, ఏలూరు జిల్లా పాలిసెట్



పరీక్షా కేంద్రాలివే..

ఏలూరు జిల్లాలో...

- సీఆర్‌ఆర్ అటానమస్ కళాశాల
- సీఆర్‌ఆర్ జూనియర్ కళాశాల
- సీఆర్‌ఆర్ మహిళా కళాశాల
- సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల బ్లాక్ -ఏ, బ్లాక్ – బీ, బ్లాక్ – సీ
- సీఆర్‌ఆర్ పాలిటెక్నిక్ కళాశాల బ్లాక్-ఏ, బ్లాక్-బీ పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో...

- భీమవరంలో ఏఆర్‌కేఆర్ మున్సిపల్ హైస్కూల్
- పీఎస్‌ఎం బాలికోన్నత పాఠశాల
- లూథరన్ ఎయిడెడ్ హైస్కూల్
- విష్ణు స్కూల్
- సీత పాలిటెక్నిక్ కళాశాల
- బీవీ రాజు డిగ్రీ కళాశాల
- తణుకు ఎస్‌సీఐఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల
- ఎస్‌సీఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల
- ఎస్‌కేఎస్‌డీ మహిళా డిగ్రీ కళాశాల
- మాంటిస్సోరి స్కూల్
- జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ ఏ, బీ సెంటర్లు
- శశి హైస్కూల్
- ఎస్‌ఎంవీఎం పాలిటెక్నిక్ కళాశాల
- తాడేపల్లిగూడెంలో శశి ఇంజనీరింగ్ కళాశాల
- నరసాపురంలో వైఎన్ డైమండ్ జూబ్లీ జూనియర్ కళాశాల
- జీవీఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, వైఎన్ డిగ్రీ కళాశాల

నరసాపురం-యశ్వంత్‌పూర్ మధ్య ప్రత్యేక రైళ్లు

నరసాపురం: వేసవి దృష్ట్యా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని నరసాపురం-యశ్వంత్‌పూర్ మధ్య ప్రత్యేక రైళ్ల నడుపుతున్నట్లు రైల్వే ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్(భీమవరం) మధుబాబు చెప్పారు. 07687 సర్వీస్ నెంబర్‌తో ఈ నెల 14, 21, 28 తేదీల్లో నరసాపురం నుంచి మధ్యాహ్నం 3.10 గంటలకు బయలు దేరి మరుసటిరోజు మధ్యాహ్నం 3.50 గంటలకు యశ్వత్‌పూర్ చేరుకుంటుందన్నారు. మళ్లీ 15, 22, 29 తేదీల్లో రాత్రి 10.50 గంటలకు యశ్వంత్‌పూర్‌లో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.30 గంటలకు నరసాపురం చేరుకుంటుందన్నారు.

సూక్ష్మ సేద్య పథకం రిజిస్ట్రేషన్ ప్రారంభం

ఏలూరు(మెట్రో): ఏలూరు జిల్లాలో సూక్ష్మ సేద్య పథకం కింద డ్రిప్, స్ప్రింకర్లపై రాయితీ పొందేందుకు రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని పథకం సంచాలకుడు పీఎస్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లాకు 2023-24లో 5000 హెక్టార్లు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. ఈ పథకంలో చిన్న, సన్నకారు రైతులు 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు 90 శాతం రాయితీ పొందవచ్చన్నారు. 5 ఎకరాల నుంచి 12.5 ఎకరాల లోపు వరకు 50 శాతం రాయితీ పొందవచ్చునన్నారు. రాయితీ పొందే రైతులు ఆధార్ కార్డు , భూమి యాజమాన్య పత్రం జత చేసి ఆర్బీకేలో బయోమెట్రిక్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, కె.కె.ఎస్ కాంప్లెక్స్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు జిల్లా, ఫోన్ నెం.08812-230938/ 233227

ఇ.-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు తనఖా పెట్టిన దిగువ తెలిపిన ఆస్తులను అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినవి. ... "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆ విధంగానే" "ఉన్నది ఉన్నట్లుగానే స్థితిలో" "ఏమున్నదో అదే" పద్ధతిలో విక్రయించబడుచున్నవి. ... 25.05.2023 తేదీన వెబ్‌సైట్ M/s.MSTC, Portal for E-Auction www.mstcecommerce.com ఆన్‌లైన్‌లో ఇ-వేలం ద్వారా విక్రయించబడును.

క్ర. నెం.	వివరాలు
	దూబచర్ల బ్రాంచ్, ఫోన్ నెం. : 08818-271232
1.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1. శ్రీ మాకెల నాగ శ్రీనివాసరావు, తండ్రి : మాకెల సత్యనారాయణ, డోర్ నెం.7-120, గొల్లగూడెం గ్రామం, ఉంగుటూరు మండలం, ప.గో.జిల్లా-534112. 2. శ్రీ అంకా వీర వెంకట సుబ్రహ్మణ్యం, తండ్రి : సీతా రామయ్య, ... ప.గో. జిల్లా-534112. బకాయి మొత్తం: రూ.12,94,682.93 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : ఆం.ప్ర-534406, ప.గో.జిల్లా, ఉంగుటూరు మండలం, గొల్లగూడెం గ్రామం, డి.నెం.7-120, ఆర్ ఎస్ నెం.791/2బి లో 114 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనం యావత్తు ఆస్తికు హద్దులు : ఉత్తరం : 36 అం.ల రోడ్డు, తూర్పు : ముళ్ళపూడి రాంబాబు గారి 30 అం.ల స్థలం, దక్షిణం : దాసరి మునేశ్వరరావు గారి 33 అం.ల స్థలం, పడమర : దాసరి మునేశ్వరరావు గారి 29.6 అం.ల స్థలం.
	రిజర్వు ధర : రూ.11,00,000/- ధరావత్తు (10%) : రూ.1,10,000/-
	ఆస్తి నెం.2 : ఆం.ప్ర-534406, ప.గో.జిల్లా, ఉంగుటూరు మండలం, గొల్లగూడెం గ్రామం, డి.నెం.7-120, ఆర్ ఎస్ నెం.791/2బి లో 76 చ.గజాల విస్తీర్ణం గల భూమి మరియు నివాస భవనం యావత్తు ఆస్తికు హద్దులు : ఉత్తరం : కాసాని వీర్రాజు గారి ఇంటి స్థలం, తూర్పు : గన్నమని మాణిక్యం గారి స్థలం, దక్షిణం : రోడ్డు, పడమర : రోడ్డు.
	రిజర్వు ధర : రూ.6,12,000/- ధరావత్తు (10%) : రూ.61,200/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.19681198005000 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దూబచర్ల బ్రాంచ్. IFSC Code UBIN0819689
	ఏలూరు మెయిన్ బ్రాంచ్, ఫోన్ నెం.: 08812-252038
2.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ గ్రంధి సుదర్శనరావు, షాపు నెం.17, ... ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534001. 2) శ్రీ గ్రంధి సుదర్శనరావు, తండ్రి : లేటు వెంకటేశ్వర రావు, డి.నెం.7బి-4-1-1, ... 3) శ్రీ గ్రంధి సుబ్బారావు (హామీదారు), ... 4) మెస్సర్స్ శ్రీ మణికంఠ జనరల్‌స్టోర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ గ్రంధి అవినాష్, షాపు నెం.10, ... 5) శ్రీ గ్రంధి అవినాష్, తండ్రి : శ్రీ గ్రంధి సుదర్శనరావు, ... 6) శ్రీ గ్రంధి సుదర్శనరావు (హామీదారు), ... ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా - 534001. బకాయి మొత్తం : మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర జనరల్ స్టోర్స్ : రూ.3,65,984.49 పై. + మెస్సర్స్ శ్రీ మణికంఠ జనరల్ స్టోర్స్ : రూ.5,48,039.19 పై. మొత్తం కలిపి : రూ.9,14,023.68 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ఏలూరు, తూర్పు వీధి, ... డి.యస్.నెం.1083, డోర్ నెం.7బి-4-1/2 లోని 92.00 చ.గ.ల విస్తీర్ణంలో గల రెసిడెన్షియల్ ఆర్‌సిసి భవనము శ్రీ గ్రంధి సుదర్శన రావు, తండ్రి : వెంకటేశ్వర రావు గారికి రిజిస్టర్డు పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.4353/1997, తేది.19-07-1997 ప్రకారం చెందినది. ఆస్తికి హద్దులు : తూర్పు : పంచాయితీ వీధి, దక్షిణం : కామిరెడ్డి ధర్మరాజు గారి స్థలము, పడమర : పంచాయితీ వీధి, ఉత్తరం : పంచాయితీ సిసి రోడ్డు.
	రిజర్వు ధర : రూ.28,00,000/- ధరావత్తు (10%) : రూ.2,80,000/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.01231198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏలూరు మెయిన్ బ్రాంచ్,. IFSC Code UBIN0801232
	తాళ్ళపూడి బ్రాంచ్, ఫోన్ నెం.: 08813-282245
3.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ పోలిశెట్టి సుబ్బారావు (శ్రీమతి పోలిశెట్టి నాగలక్ష్మి గారి చట్టబద్ధ వారసురాలు), తండ్రి : శేషారావు, 4-147, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341. 2) శ్రీ పోలిశెట్టి సతీష్ (శ్రీమతి పోలిశెట్టి నాగలక్ష్మి గారి చట్టబద్ధ వారసుడు), తండ్రి : సుబ్బారావు, 4-147, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341. 3) శ్రీ ఇంటి వీర్రాజు, తండ్రి : వెంకటరావు, వేగేశ్వరపురం, తాళ్ళపూడి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534341. బకాయి మొత్తం : రూ.5,45,060.98 పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర., పశ్చిమ గోదావరి జిల్లా, తాళ్ళపూడి మండలం, వేగేశ్వరపురం గ్రామం, సమీప డోర్ నెం.4-147, ఆర్.యస్.నెం.292/1సి లోని 194 .చ.గ.ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ భూమి మరియు భవనము పోలిశెట్టి నాగలక్ష్మి గారికి చెందినది. ఆస్తికు హద్దులు : ఉత్తరం : 45"-పోలిశెట్టి రాంబాబు గారి స్థలము, దక్షిణం : 44"-పంచాయితీ రోడ్డు, తూర్పు : 39.3"-ఎ.నారాయణ స్వామి గారి ఇల్లు & స్థలము, పడమర : 39" పంచాయితీ రోడ్డు.
	రిజర్వు ధర : రూ.17,33,400/- ధరావత్తు (10%) : రూ.1,73,340/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.05531198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాళ్ళపూడి బ్రాంచ్,. IFSC Code UBIN0805530
	జంగారెడ్డిగూడెం బ్రాంచ్, ఫోన్ నెం. : 08821-225235
4.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీమతి పరిమి రమాదేవి, ఇంటి నెం.12-132, శ్రీమణి చర్చ్, ఆటోనగర్, ఏలూరు రోడ్, జంగారెడ్డిగూడెం, ప.గో.జిల్లా. 2) శ్రీమతి పరిమి లక్ష్మి వెంకట శ్రీలావ్య (లేటు శ్రీ పరిమి విజయ్‌కుమార్ గారికి చట్టబద్ధ వారసురాలు), ఇంటి నెం.12-132, ... 3) శ్రీమతి పరిమి మౌనిక శ్రీ రంజని (లేటు శ్రీ పరిమి విజయ్‌కుమార్ గారికి చట్టబద్ధ వారసురాలు), ... 4) శ్రీ వాడపల్లి శివాజీ గణేష్, తండ్రి : పెద్ద సోమన్న, నెం.6-109, ... కొయ్యలగూడెం మండలం, ప.గో.జిల్లా. బకాయి మొత్తం : రూ.6,17,464/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా-534447, జంగారెడ్డిగూడెం టౌన్ మరియు మున్సిపాలిటీ, ... 53.00 చ.గ.ల అవిభాజ్యపు వాటా, 639.00 చ.అ.ల విస్తీర్ణంలో ... రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.ఎస్-13 యావదాస్తి. ...
	రిజర్వు ధర : రూ. 12,15,000/- ధరావత్తు (10%): రూ.1,21,500/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.02591198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్, IFSC Code UBIN0802590
	పూళ్ళ బ్రాంచ్, ఫోన్ నెం.: 08829-282211
5.	ఋణగ్రహీతల పేరు : 1. మెస్సర్స్ సిరి శ్రీనివాస ట్రేడర్స్, ప్రొప్రయిటర్ : శ్రీ కలిదిండి లక్ష్మీనారాయణ రాజు, డోర్ నెం.669/2ఎ1, ... ఉంగుటూరు, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర.-534411. 2. శ్రీ కలిదిండి లక్ష్మీనారాయణ రాజు, ... 3. శ్రీమతి భూపతిరాజు చంద్ర కళావతి (హామీదారు), ... 4. శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణవర్మ (హామీదారు), ... 5. శ్రీమతి చెరుకువాడ లక్ష్మి (హామీదారు), ... 6. శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు (హామీదారు), ... 7. శ్రీమతి కలిదిండి పద్మిని, (హామీదారు), ... పశ్చిమ గోదావరి జిల్లా-534411. బకాయి మొత్తం : రూ.7,02,94,331.83 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తుల వివరములు ఆస్తి నెం.1: ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, వెంకట్రామన్నగూడెం గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం. 7/2ఇ, 8/2ఎ, ప్లాట్ నెం.48 లో 284 చ.గజాల విస్తీర్ణంలో ... శ్రీ చెరుకువాడ అప్పల రామకృష్ణ వర్మ, తండ్రి : అప్పలరాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : 40 అం.ల వెడల్పు రోడ్, పడమర: ప్లాట్ నెం.41 లో స్థలం, ఉత్తరం : కె పుష్పవతి గారి భూమి, దక్షిణం : ప్లాట్ నెం.47 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.4,82,000/- ధరావత్తు (10%) : రూ.48,200/-
	ఆస్తి నెం.2 : ... ప్లాట్ నెం.51 లో 266.88 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : ఎ వెంకటరావు గారి గార్డెన్ మరియు ఇతరులు, పడమర : 33 అం.ల వెడల్పు రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.50 లో స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.52 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.4,53,000/- ధరావత్తు (10%) : రూ.45,300/-
	ఆస్తి నెం.3 : ... ప్లాట్ నెం.03 లో 562.55 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.6 లో స్థలం, పడమర : తాడేపల్లిగూడెం నుండి నెలికెర్ల రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.2 & 7 లో స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.4 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.9,56,000/- ధరావత్తు (10%) : రూ.95,600/-
	ఆస్తి నెం.4 : ... ప్లాట్ నెం.49 లో 542.11 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : ఎ వెంకటరావు గారి గార్డెన్ మరియు ఇతరులు పడమర : 33 అం.ల వెడల్పు రోడ్ ఉత్తరం : 40 అం.ల వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.50 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.9,21,000/- ధరావత్తు (10%) : రూ.92,100/-
	ఆస్తి నెం.5 : ... ప్లాట్ నెం.52 లో 228.88 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : ఎ వెంకటరావు గారి గార్డెన్ మరియు ఇతరులు పడమర : 33 అం.ల వెడల్పు రోడ్ ఉత్తరం : ప్లాట్ నెం.51 లో స్థలం, దక్షిణం : బి పూర్ణ వర్మ గారి భూమి.
	రిజర్వు ధర : రూ.3,78,000/- ధరావత్తు (10%) : రూ.37,800/-
	ఆస్తి నెం.6 : ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, కుంచనపల్లి గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం.309/1, ప్లాట్ నెం.77 లో 333.33 చ.గజాల విస్తీర్ణంలో ... శ్రీమతి చెరుకువాడ లక్ష్మి, భర్త : అప్పల రామకృష్ణ వర్మ గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.78 లో స్థలం పడమర: ప్లాట్ నెం.76, ఉత్తరం : ప్లాట్ నెం.76, దక్షిణం : 44 అం.ల వెడల్పు రోడ్.
	రిజర్వు ధర : రూ.5,57,000/- ధరావత్తు (10%) : రూ.55,700/-
	ఆస్తి నెం.7 : ... కుంచనపల్లి గ్రామం వద్ద ఆర్ ఎస్ నెం. 309/1, ప్లాట్ నెం.102 లో 260 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : ఇతరుల భూమి, పడమర: ప్లాట్ నెం.101 లో స్థలం, ఉత్తరం : 40 అం.ల వెడల్పు రోడ్, దక్షిణం : ప్లాట్ నెం.103 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.5,72,000/- ధరావత్తు (10%) : రూ.57,200/-
	ఆస్తి నెం.8 : ... ప్లాట్ నెం.55 లో 343.22 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : 33 అం.ల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.58 లో స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం.56 లో స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.54 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.5,81,000/- ధరావత్తు (10%) : రూ.58,100/-
	ఆస్తి నెం.9 : ... ప్లాట్ నెం.41 లో 272.32 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.48 లో స్థలం, పడమర : 33 అం.ల వెడల్పు రోడ్, ఉత్తరం : కొటారు పుష్పవతి గారి భూమి, దక్షిణం : ప్లాట్ నెం.42 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.4,62,000/- ధరావత్తు (10%) : రూ.46,200/-
	ఆస్తి నెం.10 : ... ప్లాట్ నెం.42 లో 311.11 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.47 లో స్థలం, పడమర : 33 అం.ల వెడల్పు రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.41 లో స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.43 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.5,28,000/- ధరావత్తు (10%) : రూ.52,800/-
	ఆస్తి నెం.11 : ... ప్లాట్ నెం.47 లో 324.80 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : 40 అం.ల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.52 లో స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం.48 లో స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.46 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.5,52,000/- ధరావత్తు (10%) : రూ.55,200/-
	ఆస్తి నెం.12 : ... ప్లాట్ నెం.02 లో 582 చ.గజాల విస్తీర్ణంలో ... శ్రీ మంతెన వీర వెంకట సత్యనారాయణ రాజు, తండ్రి : వెంకట రమణ రాజు గారి పేరున ఉన్నది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.7 లో స్థలం, పడమర : తాడేపల్లిగూడెం నుండి నెలికెర్ల రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.1 లో స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.3 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.9,89,000/- ధరావత్తు (10%) : రూ.98,900/-
	ఆస్తి నెం.13 : ... ప్లాట్ నెం.40 లో 435.56 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : 33 అం.ల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.33 లో స్థలం, ఉత్తరం : కొటారు పుష్పవతి గారి భూమి, దక్షిణం : ప్లాట్ నెం.39 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.7,40,000/- ధరావత్తు (10%) : రూ.74,000/-
	ఆస్తి నెం.14 : ... ప్లాట్ నెం.07 లో 497.77 చ.గజాల విస్తీర్ణంలో ... హద్దులు : తూర్పు : 33 అం.ల వెడల్పు రోడ్, పడమర : ప్లాట్ నెం.2 లో స్థలం, ఉత్తరం : ప్లాట్ నెం.8 లో స్థలం. దక్షిణం : ప్లాట్ నెం.3 & 6 లో స్థలం.
	రిజర్వు ధర : రూ.8,46,000/- ధరావత్తు (10%) : రూ.84,600/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.32960198005000. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పూళ్ళ బ్రాంచ్ - UBIN0532967
	భీమడోలు బ్రాంచ్, ఫోన్ నెం.:08829-222228
6.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ వెజ్జు అప్పారావు, తండ్రి: సొంజీవరావు, రామాలయం దగ్గర, బ్లాక్ నెం.9, పోతూరు, సూరప్పగూడెం శివారు, పశ్చిమ గోదావరి జిల్లా. 2) శ్రీమతి వెజ్జు వరలక్ష్మి, భర్త: వెజ్జు అప్పారావు, ... 3) శ్రీ వాడపల్లి రాంబాబు, ... పశ్చిమ గోదావరి జిల్లా. బకాయిమొత్తం: రూ.19,17,864/- పై. + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ఆం.ప్ర, పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు మండలం, సూరప్పగూడెం పంచాయితీ, పోతూరు గ్రామం, ... డోర్ నెం.4-66, ఆర్.ఎస్.నెం. 183/6 లోని 300 చ.గజాల విస్తీర్ణంలో గల ఇంటి స్థలము ... (భీమడోలు ఎస్ఆర్ఓ లోని అమ్మకపు దస్తావేజు నెం.3427/20-10-2003 ప్రకారం ఆస్తి వివరము)
	రిజర్వు ధర : రూ.10,15,000/- ధరావత్తు (10%) : రూ.1,01,500/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం..00451198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భీమడోలు బ్రాంచ్. IFSC Code: UBIN0800457

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లలో రాగి వైరు చోరీ

నూజివీడు: మీర్జాపురం సెక్షన్‌లోని జంగంగూడెం పరిధిలోని వ్యవసాయ భూముల్లో ఉన్న 16 కేవీ సామర్థ్యం కలిగిన మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను దొంగలు ధ్వంసం చేసి అందులోని రాగితీగను అపహరించారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతులు పున్నం నాగేంద్రరావు, గోళ్ల దుర్గారావు, కోసూరి రాఘవులుకు చెందిన వ్యవసాయ భూముల్లో తారు రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను రాత్రి సమయంలో ధ్వంసం చేసి రాగితీగను ఎత్తుకెళ్లారు. ఈ విషయాన్ని పోలీసు, విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి రైతులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఒక్కొక్క ట్రాన్స్‌ఫార్మర్ విలువ రూ.80వేలు ఉంటుందని, వీటికి తోడు కాపర్ సర్వీసు వైర్లను సైతం కత్తిరించుకుని తీసుకెళ్లిపోయారన్నారు.

లిడ్ క్యాప్ డైరెక్టర్‌గా సందీప్



లింగపాలెం: రాష్ట్ర లిడ్ క్యాప్ డైరెక్టర్‌గా ధర్మాజీగూడెంకు చెందిన వైఎస్సార్ సీపీ నేత సొంగా సందీప్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండేళ్లపాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. లింగపాలెంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ సీపీ మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా పనిచేశానన్నారు. ఎంపీ కోటగిరి శ్రీధర్ సహకారంతో ఉమ్మడి జిల్లా టెలికామ్ అడ్వైజర్ కమిటీ మెంబరుగా పనిచేసినట్లు తెలిపారు. తనకు పదవి దక్కడంపై సీఎం వైఎస్ జగన్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

రైలు ఢీకొని మహిళ మృతి

ఏలూరు టౌన్: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఏలూరు రైల్వే పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నగరంలోని చెంచులకాలనీకి చెందిన దుర్గాదేవి మంగళవారం జూట్‌మిల్లు ప్రాంతంలో రైలు పట్టాలు దాటుతూ ఉండగా చెన్నై నుంచి వైజాగ్ వెళుతున్న వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొంది. ఈ ప్రమాదంలో దుర్గాదేవి అక్కడికక్కడే మృతి చెందింది. ఏలూరు రైల్వే హెడ్ కానిస్టేబుల్ నంబూరి ఆదినారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
ENDOWMENT DEPARTMENT
TENDER NOTICE

Rc.No. COE-19/4/2023, Dt:09.05.2023

Sealed Tenders are invited from reputed catering agencies for preparation and serving of meals including provisions, vegetables and serving materials on the occasion of Mahayagam. Quantity: 30,000 meals (approximate) Date of supply: 17-05-2023 from 11.00AM to 3.00 PM
Sale of Tender Schedule: From 11.05.2023, 10:00 AM to 13.05.2023, 02:00 PM
Bid submission closing : **13.05.2023, 04:00PM**
Technical bid opening : **13.05.2023, 05:00PM**
Financial bid opening : **13.05.2023, 06:00PM**
For details, contact Office of the **Commissioner, Endowments Department, Gollapudi, Vijayawada. Ph: +919849369748**

Vijayawada 09.05.2023 — **Sd/- S. Satyanarayana**, Commissioner of Endowments, Government of Andhra Pradesh

కెనరా బ్యాంక్ Canara Bank
పాలకొల్లు బ్రాంచ్ (5517) డి.నెం.49-4-8, వనంరాజు భవన్, పి పి రోడ్డు, పాలకొల్లు, పశ్చిమగోదావరి జిల్లా-534260.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన. సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, పాలకొల్లు బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు) శ్రీ జస్సాని కొండయ్య, తండ్రి: ..., డి.నెం.1-6-37, ..., నరసాపురం-534275 మరియు శ్రీమతి జస్సాని లక్ష్మి, భర్త: జస్సాని కొండయ్య, డి.నెం. 1-6-37, ..., నరసాపురం-534275 వారు తేది 05-05-2023 నాటికి చెల్లించవలసిన రూ. 4,87,005.70 (అక్షరాల నాలుగు లక్షల ఎనభై ఏడు వేల ఐదు రూపాయలు మరియు డెబ్బై పైసలు) + ... తేది 12-06-2023 న "ఎక్కడ ఎలా ఉన్నదో" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ...

ఇ-వేలం తేది & సమయం: 12-06-2023, ఉ॥ 10.30 గం.లకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, పాలకొల్లు బ్రాంచ్ RTGS/NEFT GL A/c No: 209272434, IFSC Code: CNRB0005517 వారికి తేది: 09-06-2023, సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎనకంబ్రెన్సులు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: పశ్చిమ గోదావరి జిల్లా, నరసాపురం మండలం, జస్సాని కొండయ్య పేట, వార్డు నెం. 2, డి. నెం. 2-2-19/4, మొత్తం 134.8 చ.గ.ల విస్తీర్ణంలో 67 చ.గ.ల స్థలం మరియు అందులోనున్న గ్రౌండ్, 1వ అంతస్తు (శ్లాబ్ మాత్రమే) ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ ...

రిజర్వు ధర: రూ. 11,30,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,13,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, పాలకొల్లు బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8331018928
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.
తేది: 05-05-2023, ప్రదేశం: పాలకొల్లు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

LAND FOR SALE
■ నల్లజర్లలో నేషనల్ హైవేకి 3వ బిట్ 1.5 ఎకరం కొబ్బరితోట అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ✆ : 91543 00916 [R-26]

Services

GOLD FINANCE
■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-5840]
■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781970]
■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర: ✆ 94594 53338 [B-125]

Wanted

■ Wanted Qualified Teachers for Teaching High school and Elementary Classes. Contact : 9951216662, Sri Vidya (E.M) High Scholl, Bhimavaram-1 [P-749597]
■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786225]
■ మా కంపెనీ LED బల్బులు మీ ఇంటివద్దనే ఉండి ఫిట్‌చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000- 20,000/- వరకు సంపాదించండి. వివరాలకై సంప్ర: 9000408325 [G-786245]
■ ప్రముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ కంపెనీలో మీ ఇంటివద్దనే ఉంటూ పార్ట్ టైం/ఫుల్ టైమ్ జాబ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 18000వేలు. మొబైల్ ఫ్రీ జెన్యూన్ జాబ్ అవకాశం స్త్రీలకు ప్రత్యేకముగా. Ph: 9032944420 [G-7028]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 38520, 90596 38520. [M-1190691]
■ సంపన్నుల ఇళ్ళ వద్దే ఉంటూ వృద్ధులను, బెడ్ పేషెంట్స్‌ను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. శాలరీ:14-20K, వసతి + భోజనం, VJA ✆ 94942 25282, 72070 72559 [B-085]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేల జీతం, భోజనం ఫ్రీ, Hyd. Ph: 7995365999 [HA-144]
■ DHL International Cargo Courier Servicesలో వర్క్ చేయుటకు క్యాబిన్ క్రూ లోడింగ్ full సర్వీసెస్, Office Admin Supervisors, Ground Staff, Team Leaders కావలెను. Q: 10th to any Degree , డిప్లొమా ITI, Age: 18 to 35, Food + Room free. Salary: 25,000/- to 32,000/- Ph: 81255 60645 [B-1165888]
■ ఇంటి పనిచేయుటకు ఆడమనిషి కావలెను. గుంటూరులో శాఖాహారులు ఇంట్లోనే ఉండి ఇంటి పని చేయుటకు ఏ బాదరబందీలేని ఒంటరి మహిళ కావలెను. తెలుగు చదవడం, వ్రాయటం వచ్చి ఉండవలెను. ఉచితంగా వసతి, భోజన సౌకర్యం కల్పించబడును. ఆకర్షణీయమైన జీతం: 12000/- మరియు బోనస్: 2000/- ఇవ్వబడును. వివరములకై సంప్రదించవలసిన ఫోన్ నెంబరు: 90102 99252 [G-4235]

www.sakshi.com సాక్షి స్పోర్ట్స్

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Advertise in Classifieds
Rs. 350/- for 4 lines only
Additional Line Rs. 85/-
Best & Affordable Schemes also available.
Automobile
Education
Real Estate
Services
Wanted
సాక్షి

క్ర. నెం.	వివరాలు
	కొయ్యలగూడెం బ్రాంచ్ , ఫోన్ నెం.: 08821-236265
7.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ దాసరి యేసుబాబు, తండ్రి : ఆంజనేయులు, నివాసం రాజవరం గ్రామం, కొయ్యలగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 2) శ్రీ దాసరి వెంకట వి యస్ మూర్తి, తండ్రి : ఆంజనేయులు, నివాసం : రాజవరం గ్రామం, కొయ్యలగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. బకాయి మొత్తం : రూ.7,69,316/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, కొయ్యలగూడెం మండలం, రాజవరం గ్రామం & పంచాయితీ యస్.సి.కాలనీ, రావిచెట్టు దగ్గర, పాత డోర్ నెం.8-15, కొత్త నెం. 4-166 లోని డాక్యుమెంట్ ప్రకారం 324 చ.గ.ల భూమి విస్తీర్ణంతో రెసిడెన్షియల్ భవనము యావదాస్తికు హద్దులు : ఉత్తరం : డోర్ నెం.4-164 లోని పెంకుటిల్లు, దక్షిణం : రోడ్డు, తూర్పు : రోడ్డు, పడమర : పి.రాయులు గారి పెంకుటిల్లు.
	రిజర్వు ధర : రూ.7,81,000/- ధరావత్తు (10%) : రూ.78,100/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.08241198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొయ్యలగూడెం బ్రాంచ్ , IFSC Code UBIN0808245
	ప్రగడవరం బ్రాంచ్ , ఫోన్ నెం.: 08823-274221
8.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ గొర్ల సత్యవతి (గొర్ల సర్వారెడ్డి గారికి చట్టబద్ధ వారసురాలు), భర్త : గొర్ల సర్వారెడ్డి, ఇంటి నెం.7-63, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా., 2) శ్రీ గొర్ల శ్రీనివాస రెడ్డి, (గొర్ల సర్వారెడ్డి గారికి చట్టబద్ధ వారసులు), తండ్రి : గొర్ల సర్వారెడ్డి, ఇంటి నెం.7-63, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో. జిల్లా., 3) శ్రీ ముక్కల వరప్రసాద్ రెడ్డి, తండ్రి : కృష్ణారెడ్డి, ప్రగడవరం గ్రామం, చింతలపూడి మండలం, ప.గో.జిల్లా. బకాయి మొత్తం : రూ.13,71,240.40 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, చింతలపూడి మండలం, ప్రగడవరం గ్రామం, ప్రకాష్‌నగర్, ఆర్.యస్.నెం.431-2 లోని ఎ.0.20 సెంట్లు లేదా 968 చ.గ.ల (ఎ.0.40 సెంట్లలోని) రెసిడెన్షియల్ భూమి మరియు భవనమునకు గొర్ల సర్వారెడ్డి గారు యజమాని. (గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్‌లతో గల ఆర్‌సిసి రూఫ్) హద్దులు : ఉత్తరం : లాక్కూరి రామచంద్రారెడ్డి గారి భూమి, దక్షిణం : 6 లింకులు వెడల్పు ఉమ్మడి భూమి, తూర్పు : 4 గజముల దారి, పడమర : 6 లింకుల వెడల్పు ఉమ్మడి భూమి.
	రిజర్వు ధర: రూ. 53,10,000/- ధరావత్తు (10%): రూ.5,31,000/-
9.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ పొట్లూరి సత్యనారాయణ, తండ్రి : బాబూరావు, ఫ్లాటు నెం.401, 3వ అంతస్తు, శ్రీనివాస ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, మారుతీనగర్, చింతలపూడి, ప.గో.జిల్లా, 2) శ్రీ ఆచంట జనార్ధన రావు, తండ్రి : వెంకటరామయ్య, ... చింతలపూడి, ప.గో.జిల్లా. బకాయి మొత్తం : రూ.6,14,770.72 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : ప.గో.జిల్లా, చింతలపూడి, మారుతీనగర్, ఆర్.యస్.నెం.782/1, డి.నెం.17-61, శ్రీనివాస ఎన్‌క్లేవ్ నందలి రెసిడెన్షియల్ ఫ్లాటు నెం.401 యావదాస్తి పొట్లూరి సత్యనారాయణ పేరున కలదు. స్థలమునకు హద్దులు : ఉత్తరం : 73 అ.లు రోడ్డు, దక్షిణం : 73 అ.లు రోడ్డు, తూర్పు : 67 అ.లు రోడ్డు, పడమర : ... నాగేశ్వర రావు గారి స్థలము. ఫ్లాటునకు హద్దులు : ఉత్తరం : ... సుధాకర రావు గారి ఫ్లాటు నెం.402, దక్షిణం : ఓపెన్ టు స్కై, తూర్పు : కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై.
	రిజర్వు ధర: రూ. 16,20,000/- ధరావత్తు (10%): రూ.1,62,000/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.04131198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రగడవరం బ్రాంచ్ , IFSC Code UBIN0804134
	పెంటపాడు బ్రాంచ్, ఫోన్ నెం.: 08818-222040
10.	ఋణగ్రహీత(లు), కో-అప్లికెంట్ మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : 1) శ్రీ వానపల్లి శ్రీనివాస రవి, కేరాఫ్ సాయి వానపల్లి రెసిడెన్సీ, సూర్యోదయ నగర్, పింపలవాడి, షిర్డీ, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర-423109. 2) శ్రీమతి వానపల్లి పుష్పలత, భర్త : శ్రీ వానపల్లి శ్రీనివాస రవి, కేరాఫ్ సాయి వానపల్లి రెసిడెన్సీ, సూర్యోదయ నగర్, పింపలవాడి, షిర్డీ, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర-423109. బకాయి మొత్తం : రూ.21,38,742.58 పై + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు స్థిరాస్తి వివరములు : పశ్చిమ గోదావరి జిల్లా, పెంటపాడు సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ పరిధిలోని సర్వే నెం.325 లో సమీప డి.నెం.2-113 వద్ద 721 చ.గ.లు విస్తీర్ణం గల ... గ్రామం వాస్తవ్యులు అయిన వానపల్లి శ్రీనివాస రవి గారి పేరున గల యావదాస్తి. హద్దులు : ఐటమ్ నెం.1 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.ల లో 662 చ.గ.ల విస్తీర్ణంనకు హద్దులు : ఉత్తరం : గుబ్బల ... , తూర్పు : ఐటమ్ నెం.3 మొదలగునవి, దక్షిణం : నిల్ల సుబ్బారావు మొదలగునవారు, పడమర : కోడి చంద్రరావు. ఐటమ్ నెం.2 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.ల లో 35 చ.గ.ల విస్తీర్ణంనకు హద్దులు : ఉత్తరం : నిల్ల సుబ్బారావు, తూర్పు : లేన్, దక్షిణం : నిల్ల సుబ్బారావు మొదలగునవారు, పడమర : ఐటమ్ నెం.1. ఐటమ్ నెం.3 : ఆర్.యస్.నెం.325 లోని 721 చ.గ.ల లో 24 చ.గ.ల విస్తీర్ణంనకు హద్దులు : ఉత్తరం : ఐటమ్ నెం.1, తూర్పు : ... , దక్షిణం : ... , పడమర : లేన్
	రిజర్వు ధర : రూ.60,20,000/- ధరావత్తు (10%) : రూ.6,02,000/-
	ధరావత్తు చెల్లించు ఖాతా నెం.04541198005000, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెంటపాడు బ్రాంచ్. IFSC Code UBIN0804541

ఇ-వేలం తేది & సమయం : 25.05.2023 తేదీన మధ్యాహ్నం 2.00 గం.నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు
వేలం ముగిసే ముందు చివరి 10 ని॥ ల వ్యవధిలో వేలం వేయబడితే ఇ-వేలం యొక్క ముగింపు సమయం ప్రతి 10 ని॥లకు పొడిగించబడుతుంది.

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది & సమయము : తేది.24-05-2023, సాయంత్రం గం.4-00 ల వరకు

కనిష్ఠ బిడ్ పెంపు పై బిడ్ పెంపుదల మొత్తము రూ.10,000/- అధికముగా ఉండవలెను. | బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తులపై బాకీల్లో గల వివరములు : తెలిసినంత వరకు ఏమీలేవు

ఇ-వేలమునకు సంబంధించిన తదుపరి వివరములు సవివరమైన నియమ నిబంధనల కొరకు దయచేసి https://ibapi.in లింక్‌ను సంద్రించగలరు. (బ్యాంకు యొక్క ఆస్తుల ఆమ్మిట్ షాప్ పోర్టల్) మరియు www.unionbankofindia.co.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి. మరియు ఇ-వేలం పోర్టల్: www.mstcecommerce.com
ఈ ప్రకటన పై లోనుకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) రూల్ 9(1)ల క్రింద పైన తెలిపిన తేదీన వేలం అమ్మకం జరుగుతుందని తెలియచేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది : 09-05-2023, ప్రదేశం : ఏలూరు — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా